విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 5, ఆగస్టు 2024 — 8 పేజీలు

సీఎం గారు.. కరుణ చూపండి.!

- తెలుగు గంగ కాలవకు పెండింగ్ నిధులు మంజూరు చేయండి
- నేడు కలెక్టర్లతో సమావేశం కానున్న చంద్రబాబు
- రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా -కలెక్టర్
- ఆశగా ఎదురుచూస్తున్న బద్వేల్ నియోజకవర్గ రైతులు

విశాలాంధ్ర -కడప : ఎన్నో ఏళ్లగా ఆశగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కరుణ చూపేనా.. అంటూ బద్వేల్ నియోజకవర్గ రైతన్నలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఎంతో ఉన్నత ఆశయంతో ప్రణాళికలను సిద్ధం చేసి తెలుగు గంగ కుడి ,ఎడమ కాలవ లద్వారా నీటిని అందించే లక్ష్యానికి శ్రీకారం చుట్టారు. ఇటువంటి నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలానికి బ్రహ్మ సాగర్ డ్యాం తెలుగు గంగ కాలవల ద్వారా రైతులకు నీరు ప్రవేశించేందుకు కొన్ని అడ్డంకులు మోరీల నిర్మాణాలకు సంబంధించి గత ప్రభుత్వంలో టెండర్లును ఆహ్వానించగా, సుధాకర్ ఇన్ స్ప్రాటెక్ ప్రైవేట్ కంపెనీ టెండర్ల ను దక్కించుకోగా ఆ ప్రైవేట్ కంపెనీ నిర్మాణాలు చేపట్టి 80% పూర్తి చేయగా సదరు కంపెనీకి ప్రభుత్వం నుండి సుమారు కోటి 84 లక్షల రూపాయలు నిధులు రావాల్సి ఉంది. సదరు కంపెనీకి ఆ నిధులు మంజూరు చేస్తే అట్లూరు మండలానికి నీరు చేరుతుందని రైతులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ నియోజకవర్గం నుండి తెలుగు గంగ ప్రాజెక్ట్ పరిధిలోని కుడి, ఎడమ కాలవల ద్వారా నీరు చెరువులకు చేరితే ఆ డ్యాము ద్వారా దాదాపుగా రెండు లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు అప్పటి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు దూర దృష్టితో ప్రణాళికలు సిద్ధం చేశారని, గత ప్రభుత్వం లోబ్రిడ్జి ల నిర్మాణాలు పూర్తిగా చేయకపోగా కొన్ని బ్రిడ్జి నిర్మాణాల పనులు ప్రభుత్వాలు మారడంతో అర్ధరాం తంగా నిధులు ఇవ్వక పోవడంతో ఆగిపోయని అట్టూరు మండల ప్రజ లు అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో అట్లూరు మండల ప్రజలు రైతులు కుడి కాలవల బ్రిడ్జిల పనులు

-5లో

నిరుపయోగంగా వైకుంఠ రథాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలలో కుటుంబ సభ్యులు ఎవరైన కాలంచేస్తే వారిని స్మశాన వాటిక వరకు తీసుకెళ్లేందుకు ఉపయోగకరంగా ఉంటుందని మూడు వైకుంఠ రథాలను నగర పాలక సంస్థ కొనుగోలు చేసింది. గత కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో కడప నగర శివారులోని . సబ్ జైల్ వద్ద హిందూ స్మశాన వాటిక కొరకు మూడు ఎకరాలు క్రిస్టియన్ స్మశాన వాటికకు మూడు ఎకరాలు మైనారిటీ స్మశాన వాటికకు మూడు ఎకరాలు చొప్పున స్మశానం వాటికన్ ఏర్పాటు చేశారని హిందూ ముస్లిం క్రిస్టియన్ స్మశాన వాటికల కొరకు వైకుంఠ రథాలను ఉపయోగించేందుకు నగర ప్రజలకు అందుబాటు లోకి తీసుకు రావాలని అధికారులు భావించారు. అయితే స్మశాన వాటికలో విద్యుత్ వినియోగం ద్వారా అంత్యక్రియల ప్రక్రియను పూర్తిచేసే మిష నరీ వర్క్ ఇంకా పెండింగ్ లో ఉంది. పూర్తి అయిన తర్వాత వాటిని వినియోగం లోకి తీసుకొస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే వాటిని వినియోగించకుండా సుదీర్ఘ కాలం నిరుపయోగంగా ఉంచడం ద్వారా అవి తుప్పుపట్టే అవకాశం ఉంది. నగర పాలక సంస్థలో వైకుంఠ రథాలు ఉన్నట్లు ప్రజలకు తెలిస్తే అవసరమైన సందర్భంలో వాటిని వినియోగించుకొనేందుకు వెసులు బాటు ఉంటుంది. అలానే ఆ సమయంలో బాధ తప్త హృదయాలకు స్వాంతన కలిగించినట్లు అవుతుంది. వీటిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా స్మశాన వాటికలో పనులు పూర్తికాగానే వైకుంఠ రథాలను వినియోగంలోకి తెస్తామన్నారు.

మాది కక్షపూరిత పాలన కాదు..సేవచేసే ప్రభుత్వం

గత ఐదేళ్ళలో వ్యవస్థలు నిర్వీర్యం- ఉద్యోగస్తులు అంటే గౌరవం వుంది..పనిచేయకుంటే మాత్రం ఊరుకోం

గాలివీడు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

సర్వసభ్య సమావేశంలో రవాణా,యువజన,క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం కక్షపూరిత ప్రభుత్వం కాదని ప్రజలకు సేవచేసే ప్రభుత్వం అని రాష్ట్ర యువజన,రవాణా,క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం గాలివీడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సభా భవనంలో ఎంపిడిఓ పీ.డి శ్రీనువాసులు ఆధ్వర్యంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు.ఈసమావేశంలో ఆయా శాఖల పనితీరు, అభివృద్ధిపై సమీక్ష జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుపేదల ఇళ్ల నిర్మాణంలో హౌసింగ్ అధికారులు పూర్తిగా అవినీతిలో కూరుకు పోయారన్నారు.ఇకనైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వంలో పెండింగ్ లో వున్న 900 గృహాలకు బిల్లులు చెల్లించి పూర్తి చెయ్యలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 1.80 లక్షల కంటే ప్రస్తుత ప్రభుత్వంలో దాన్ని రెండింతలు చేస్తూ రూ.4 లక్షలతో నిరుపేదల గృహ నిర్మాణాల ఏర్పాటుకు వివిధానాలను అనుసరించి పారదర్శకంగా చేపట్టాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.అలాగే విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలకు మోడల్ స్కూల్ ఏర్పాటు చేసినప్పటికీ అతి పెద్ద మండలమైన గాలివీడు మండలంలో లేకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు?వెంటనే మోడల్ స్కూల్ ఏర్పాటుకు నివేదికలు సిద్ధం చెయ్యాలని సూచించారు.అలాగే స్థానిక కస్తూరిభా పాఠశాలలో ఆడబిడ్డలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాలుగా మౌళిక వసతుల కల్పించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో అవినీతి ,అక్రమాలకు తావులేకుండా మెనూ ప్రకారం చిన్నపిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని సీడీపీఓ సిబ్బందిని ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు మాసాలు కావస్తున్నప్పటికీ ప్రోటోకాల్ మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో ఉంచాల్సిన స్థానంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో కొనసాగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మొద్దు నిద్ర వీడాలంటూ పంచాయతీ రాజ్ అధికారులకు చురకలంటించారు. సమావేశంలో భూ సమస్యలపై చర్చిస్తూ శాశ్వత పరిష్కారం కోసం ఆశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ను చారవాణిలో సంప్రదిస్తూ అవసరమైతే గత ప్రభుత్వ అవినీతిపై ప్రత్యేక విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సింసిందిగా విజ్ఞప్తి చేశారు. .వైకాపా ప్రభుత్వంలో ఉత్సవ విగ్రహాలుగా వున్న ప్రభుత్వ యంత్రాంగం ఇకపై తీరు మార్చుకుని మొద్దు నిద్ర వీడలన్నారు.గత ప్రభుత్వం హార్భాటాలకు పోయి ఆంధ్రప్రదేశ్ ను అప్పుల కుప్పగా మార్చినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం సరైన కార్యాచరణతో ముందుకెళుతుందని వ్యాఖ్యానించారు.తన రాజకీయ ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలిచిన స్థానిక ప్రజల రుణం తీర్చుకునేలా గాలివీడు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ

-5లో

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్ సమక్షంలో ఎన్నారైలు రఫీ ఖాన్, అబ్దుల్ సలాంలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లిం లకు చాలా మేలు జరిగిందని ముస్లిం రిజర్వేషన్ కల్పించారని మైనార్టీలోన్స్ కల్పించాల ని హజ్ యాత్రికులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించేవారని అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్ సర్వీస్, ఇందిరమ్మ హౌసెస్, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం ఇలాంటి చాలా పథకాలు ప్రవేశపెట్టి వారికి జీవితాలలో వెలుగు నింపారని వైయస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలన అంతా అవినీతి ,దోపిడీ చేశారని అందుకే ప్రజలు బాగా బుద్ధి చెప్పారు. వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్న వైఎస్ షర్మిల రెడ్డి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పీఎం రాహుల్ గాంధీ నేతృత్వంలో కృషి చేస్తారని అలాగే ఏజెంట్లు చేతిలో మోసపోయి గల్ఫ్ దేశాలకు వెళ్లిన ఇబ్బందులు పడుతున్న వారికి వారి హక్కులు కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకొస్తామని, గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులు ఎవరైనా ప్రధా ప్రమాద శాతం మన్నిస్తే వారి కుటుంబం కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకేజీ మరియు అక్కడ మరణించిన వ్యక్తి బాడీ ఇండియా రప్పించే ఖర్చులు కూడా గవర్నమెంట్ ఏ భరించేలా ప్రత్యేక చట్టం తెచ్చే ప్రయత్నం చేస్తామని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ఎన్ఆర్ఐ వింగ్ ఏర్పాటు చేసి ఎన్ఆర్ఐ వింగ్ ద్వారా అక్కడ ఉన్న భారతీయుల కష్టాలను సమస్యల ను తీర్చే విధంగా కృషి చేస్తూ వారి సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నిస్తామన్నారు.

పలుగురాళ్లపల్లి బీసీ వసతి గృహాన్ని తెరవాలి

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండలంలోని పలుగురాళ్లపల్లె బిసి వసతి గృహాన్ని తిరిగి ప్రారంభించేలా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చొరవచూపాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలుగురాళ్లపల్లె బీసీ వసతి గృహం నందు దాదాపు 120 నుంచి 150 మంది విద్యార్థులు ఉండి చదువుకునేందుకు వీలుగా వసతిగృహం ఉండేదని, కొంత మంది వసతి గృహాధికారుల నిర్లక్ష్యం వల్ల పలుగురాళ్లపల్లె బీసీ వసతి గృహం మూతపడడం చాలా దారుణమని అన్నారు. పలుగురాళ్లపల్లె హైస్కూల్ నందు దాదాపు 500 మంది దాకా విద్యార్థులు విద్యన భ్యసిస్తున్నారని చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకోవడానికి వీలుగా వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుత మైదుకూరు నియోజ కవర్గ ఎమ్మెల్యే అయిన పుట్ట సుధాకర్ యాదవ్ సొంత గ్రామపం చాయతీ కాబట్టి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని హాస్టల్ తిరిగి ప్రారంభించేలా కృషి చేయాలని జయవర్ధన్ కోరారు.

బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర - వీరబల్లి : ఆగస్టు 4మండలం నందు గల మట్లి గ్రామ పంచా యతీ నందు తడి చెత్త పొడి చెత్త సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నకు తరలించడానికి ప్రతి ఇంటికి రెండు బుట్టలు చొప్పున మొత్తం 1000 ఆకుపచ్చ బుట్టలు,1000 ఎరుపు రంగు బుట్టలు పంపిణీ చేయటం జరిగినది, ప్రతి కుటుంబం నందు గ్రీన్ కలర్ బుట్ట తడి చెత్త కొరకు ఎరుపు రంగు చెత్త బుట్ట పొడి చెత్త వేయలి ఏ కుటుంబ సభులు కూడా చెత్తను రోడ్ల పైన వేయకుండా ఉండాలని ,గ్రామ పంచాయతీ నందు గల క్లాప్ మిత్రల ద్వారా ప్రతి రోజూ చెత్త ను సేకరించి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రా నికి తరలించడం జరుగుతుంది . ఈ విధంగా చెత్త సేకరించి గ్రామా న్ని పరిశుభ్రమైన గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దాలని సర్పంచ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారు నాగార్జున ఆచారి, ఎంపీడీఓ రామచంద్ర రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి మరియు క్లాప్ మిత్రులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు ఎమ్మార్పీఎస్ విజయం

విశాలాంధ్ర -రాజంపేట : ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్నా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ నాయకుల విజయమని ఎమ్మా ర్పీఎస్ న్యాయ సలహాదారు సురేష్ రాజు తెలిపారు. మండల పరిధిలోని డిబిఎన్ పల్లె గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. గ్రామ పెద్దలు ఎంఆర్పిఎఫ్ నాయకులకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా న్యాయ సలహా దా రు లాయర్ సురేష్ రాజు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు టీ.హరిప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చేమూరి వెంకటేష్, జిల్లా నాయకులు మందా శివయ్య, మందా రవి, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు మదనపల్లి పెంచలయ్య వడ్డెర, ఎం ఈ ఎఫ్ నాయకులు బి.చంద్రశేఖర్, జె.జయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న మాదిగ సామాజిక వర్గాన్ని ఉద్ధరించేందుకు మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి కేవలం మాదిగలకే కాక అనేక పోరాటాలతో దివ్యాం గుల సామాజిక పింఛన్, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు సాధించి పెట్టారని తెలి పారు. ఐనా., మాదిగ లు ఆర్థికంగా, సామా జికంగా వెనుకపడే ఉన్నారని వారికి రిజర్వే షన్ ఫలాలు దక్కాలంటే వర్గీకరణ ద్వారానే సాధ్యమని తలచి 30 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి నేడు దేశ అత్యు న్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణకు అనుకూలమైన తీర్పు వెలువడేలా కృషి చేశారని తెలిపారు. ఇందుకు సహకరించిన దేశ ప్రధాని నరేం ద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు మాదిగ సామాజిక వర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ ముప్పై ఏళ్ల సుదీర్ఘ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా మని, ఇకపై అటువంటి ఆటుపోట్లు ఎదురవ్వక పోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యతోనే అజ్ఞానాన్ని తొలగించుకుని ఉన్నత స్థానాలు అధిరో హించవచ్చని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ చాటినట్లు ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యావం తులు కావాలని తెలియజేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు నారాయణ, బాల నరసయ్య, హరికృష్ణ, సుబ్బ రాయుడు, నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలేగార్ తవర్జీ పెంచి ఆదుకోండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం పాలేగార్స్ వారసులకు ఇస్తున్న తవర్జీ మొత్తాన్ని పెంచాలని, కొంతమందికి అర్థాంతరంగా నిలిచిపోయిన తవర్జీ పునరు ద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ పాలే గార్స్ వారసుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వై. కేశవులు నాయుడు, ప్రధాన కార్యదర్శి జానకి రఘు కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్క్లబ్లో ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంత రం వారు విలేకరులతో మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కాకతీయుల కాలంలో ఆవిర్భవించి విజయనగర కాలంలో బలోపేతంగా పాలేగార్ వ్యవస్థ ఉండేదన్నారు. ప్రజలకు రక్షణ, చెరువుల నిర్మాణం, వ్యవసాయ్యాభివృద్ధి, భూమి శిస్తు వసూలు వంటి విధులను తమ పూర్వీకులు నిర్వహిం చేవారన్నారు. పలు ప్రాంతాల్లో దేవాలయాలు నిర్మిం చి ఆధ్యాత్మిక వికాసానికి పాటుపడ్డారన్నారు. బ్రిటీష ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన తమ పూర్వీకులను గుత్తి కోటలో ఉరి తీశారన్నారు. పాలేగార్స్ ఆధీనం లోని భూములను స్వాధీనం చేసుకుని నామమాత్రపు తవర్జీ (పెన్షన్) ఏర్పాటు చేశారన్నారు. ఆనాటి కాలం లో మద్రాస్ ఏర్పాటు చేసిన రూ. 13, 19, 40 పెన్షనే ఈనాటికి వస్తోందన్నారు. ధరల పెరుగు దలతో రోజురోజుకు జీవన వ్యయం విపరీతంగా ఉన్నందున ఇందుకు అనుగుణంగా తమకు పెన్షన్ మొత్తాన్ని పెంచాలని కోరారు. వృద్ధు లకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6 వేలు చొప్పున పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం తమ తవర్జీ మాత్రం పెంచడం లేదని వాపోయారు.తమ న్యాయ మైన కోర్కెలను త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతామన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులకు తమ సమస్య లను విన్నవిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మంగ మనాయుడు, నలగాటి వెంకటేశ్వర్లు, చంద్రప్ప నాయుడు, బలరామ య్య, నక్కా వెంకట రమణ, పార్థసారథినాయుడు, ఎల్.బాషా, ప్రముఖ చరిత్ర పరిశోధకులు తవ్వా ఓబుల్రెడ్డిలు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ అరాచకా దాడులను ఖండించాలి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ స్థానిక ఆవాజ్ కార్యాల యం నందు ఆవాజ్ కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పి.చాంద్ బాషా అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ భాషా మాట్లాడుతూ, అనేక సంవత్సరా లుగా, ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై ఏకపక్షంగా చిన్నారులు, మహిళ లు ,వృద్ధులు పాఠశాలలు, వైద్య శాల లు,ప్రార్థన మందిరాలుపైన ఇజ్రాయిల్ సైన్యం బాంబుల వర్షం కురిపిస్తూ, అక్కడి ప్రజల ప్రాణాల ను, హరిస్తున్నా నారు, అంతర్జాతీయ యుద్ధ న్యాయ సూత్రాలను ఆ దేశ అధ్యక్షుడు నేతహన్య చట్టాలను ఉల్లంఘించి, అక్కడి ప్రజలపై తీవ్రంగా దాడి చేస్తున్న పుటికీ, ఖండించడానికి, ఆదుకోవడానికి ఎవరికి చేతకావడం లేదని, ప్రపంచ దేశాలు అన్ని కూడా ప్రేక్షక పాత్ర వహించి చూస్తా ఉన్నాయని ,అంతర్జాతీ యంగా ఐక్యరాజ్యసమితి అనేకసార్లు, ఇజ్రాయిల్ యొక్క ఉన్మాదాన్ని కట్టడి చేయాలని ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోతుందన్నారు. ఆవాజ్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా, అన్ని జిల్లాలలో పాలస్తీనా కు మద్దతుగా అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది,11-08-2024 ఆదివారం ఉదయం 10 గంటలకు కడప పట్టణం నందు యు టి ఎఫ్ కార్యాలయం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తారు, ఈ సదస్సుని అన్ని ప్రజా సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, లౌకికవాదులు, కళాకారులు, అభ్యుద యవాదులు, ప్రతి ఒక్కరూ పాల్గొని సదస్సుని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు,ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్,అబ్దుల్ సత్తార్,ఎస్,షరీఫ్, ఎస్,ఖాదర్ బాషా, ఎస్, మస్తాన్, ఆవాజ్ నాయకులు జహంగీర్ భాష,కెబి రసూల్, ఖాజా గౌస్,మొహమ్మద్ అలీ, మస్తాన్,పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర- రామాపురం: మం డలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో ఆదివారం చౌడేశ్వరి దేవి జయంతి ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరిగా యి. అమ్మవారికి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ. స్వస్తి వాచకం. మహావిష్ణు పూజ. పంచామృత అభిషేకం. తొగట వీర క్షత్రి యులు ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. అనంత రం అమ్మవారి మూలవిరాట్లు ఉత్సవాలకు పట్టుచీరలతో అలంకరించి బంగారు నగలు ఆమెకు అలం కరించారు. పూలమాలవేసి అలంకరించారు. అనంతరం వచ్చిన భక్తుల కు మహిళలకు మంగళ హారతులు తీర్థప్రసా దాలు అంద జేశారు. అనంతరం భజనలు గ్రామోత్సవము అమ్మవారికి నిర్వహించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ని కలిసి,తమ సమస్యల మీద వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ ఉద్యోగులు ఈ సందర్భం గా పుట్టా సుధాకర్ యాదవ్ వారి సమస్యల మీద సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది.

ఘనంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ బిడిగించల విజయలక్ష్మి మరియు జమ్మలమడుగు మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ అమ్మవారి కలశాన్ని తలపై పెట్టుకొని మోశారు. ఆదివారం జమ్మల మడుగు పట్టణంలోని నాగలకట్ట శ్రీ చౌడే శ్వరి దేవి గ్రామోత్సవం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో 650 కలశం బిందెలతో మహిళా భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు.జమ్మలమడుగు పుర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వారు వేడుకున్నారు.దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. జమ్మలమడు గు పట్టణంలోని సంజామల మోటు, పాత బస్టాండు, పెద్దమ్మ, గంగమ్మ దేవాలయాలు, జిన్నామోటు, అమ్మవారి శాల, అంబా భవాని ఆలయం, పలగాడి వీధి మరియు పెద్ద పశు వుల మోటు మీదుగా గ్రామోత్సవం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తుల కొంగు బంగారం చౌడేశ్వరీ దేవి అమ్మవారు

విశాలాంధ్ర-కడప రూరల్ : చౌడేశ్వరి అమ్మవారి కడగంటి చూపుతో భక్తులను రక్షిస్తూ, కరుణా కటాక్షా వీక్షణాలతో భక్తుల కొంగుబం గారంగా నిలుస్తుం దని మాజీ కార్పొరేటర్ గుమ్మళ్ల విశ్వనాథరెడ్డి, రామిరెడ్డి, రామాంజనేయులురెడ్డిలు అన్నారు. పెండ్లి మర్రి మండలంలోని ఎగువపల్లె గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి విశేష పూజలు కొనసాగాయి. గ్రామస్తులతో పాటు సమీప గ్రామానికి చెం దిన భక్తులు తెల్లవారుజాము నుంచి తరలివచ్చి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుమ్మళ్ల విశ్వనాథరెడ్డి, రామిరెడ్డి రామాంజనేయులు రెడ్డి, గోసుల రాంరెడ్డి, జి.మునిరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, చించుబ్బు, జి.ప్రతాప్ రెడ్డి, జి.మనోసాగర్ రెడ్డి, ఆర్.సుధాకర్ రెడ్డి, జె.వినోద్ కుమార్ రెడ్డి, ఆర్.రామసుబ్బారెడ్డి, డి.మునిరెడ్డి, జి. పవన్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, మహిళలు, పిల్లలు, భక్తులు పాల్గొన్నారు.

మానవత పలువురికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆదివారం పట్టణంలోని ఇరువురికి ఆర్థిక సాయం అందించింది. రోడ్డు ప్రమాదంలో కంటిచూపు కోల్పోయిన నడిఊరుకు చెందిన వెంకటేష్‌కు రూ. 10వేలు నగదు సాయం అందించగా కిడ్నీ వ్యాధిగ్రస్తుడు శాంతినగర్‌కు చెందిన ఖాదర్‌వల్లికి రూ.5వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులను అందజేశారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాయం అందించడం పట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి,అధ్యక్షులు ఎన్.రామాంజనే యరెడ్డి, కార్యదర్శి జి.రంగయ్య, సభ్యులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎస్.మధుసూదన్‌రెడ్డి, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, సుబ్బరాయుడు, సతీష్ కుమార్, జిల్లెల్ల చెన్నకేశవరెడ్డి, కె.గంగాధర్‌రెడ్డి, వై.రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మేడా రమేష్‌బాబు, సాంబశివారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి : ఫైనాన్సర్లు వేధింపు లకు గురి చేయడంతో ఆటో డ్రైవర్ పురుగు మందు తాగి ఆత్మహత్య చేసు కున్నాడు. ఆదివారం కురబలకోట మండలంలో జరిగిన విషాదకర ఘటనపై మృతుని కుటుంబీకులు ముదివేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని ముదివేడు పడమట దళితవాడలో కాపురం ఉంటున్న మారెప్ప కొడుకు వెంకటరమణ (35), ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పు వారం వారం కట్టలేకపోవడంతో వారి వేధింపులు అధికమయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన వెంకటరమణ తరచూ స్థానికంగా దొరికే నాటు సారా తాగి వచ్చి ఇంట్లో మదనపడుతున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆదివారం సారా తాగి ఆ మత్తులో విషం తాగేసి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో బాధితున్ని కుటుంబీకులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించే లోపే వెంకటరమణ మృతి చెందాడు. అతని కుటుంబీకులు గ్రామంలో నాటుసారా అధికంగా అమ్మడంతో తాగొచ్చి మత్తులో విషం కలుపుకుని తాగడానికి తెలిపారు. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దిమ్మె మార్పుకు రంగం సిద్ధం !

వెడల్పు సవరణకు పరిశీలన- ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం
ఎమ్మెల్యే 'ఆది' ఆదేశాలతో చర్యలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో నిబంధనల మేరకు రోడ్డు విస్తరణ కాకపోవడం, పూర్తి స్థాయిలో ఆక్రమణలను తొలగించని కారణంగా నిత్యం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ కారణంగా అనేక మందిరోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన ఘటనలు కూడా ఉన్నాయి. అలాగే స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ట్రాఫిక్ దిమ్మె తరచూ ప్రమాదాలకు గురై దెబ్బ తింటున్న నేపథ్యంలో రోడ్ల వెడల్పును సవరించి మధ్యలో దీనిని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధ మైంది. స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారా యణరెడ్డి ఆదేశాలతో నేషనల్ హైవే అథారిటీ ఈఈ భాస్కర్‌రెడ్డి ఇక్కడికి చేరుకొని మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, ఆర్ఓ గంగిరెడ్డి, సర్వేయర్ గంగాధర్‌తో కలిసి దిమ్మె మార్పు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడి నాలుగు రోడ్లకు నలువైపులా ఆక్రమణలను తొలగించడం ద్వారా దిమ్మె మార్పు సాధ్య మవుతుందన్న అభిప్రాయానికి వచ్చిన అధికారులు ఆ మేరకు ఎన్‌క్రోచ్ మెంట్ పనులు చేప ట్టాలని నిర్ణయిం చారు. ట్రాఫిక్ దిమ్మె మార్పు పనులు పూర్తి అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. నాలుగు రోడ్ల కూడలి నుండి ముద్దనూరు రోడ్డు వైపు ఇర్కాన్ కంపెనీ రోడ్డు వెడల్పు పనులు చేపట్టిన సమయంలో కూడా అప్పటి పాలకుల నిర్ణయంతో ఆక్రమణలను నామ మాత్రంగా తొలగించగా గత ప్రభుత్వ హయాం లో చేపట్టిన నాలుగు వరుసల రహదారి ఏర్పాటు సమయంలో పాలకుల అనాలోచిత నిర్ణయాలతో నిబంధనల మేరకు ఆక్రమణలను తొలగించకపోవ డంతో పూర్తిస్థాయిలో రోడ్డు విస్తరణ జరగలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పట్టణ వాసులు భావిస్తున్నారు.

కడపలో సిటీ బస్సులు ఏర్పాటు చేయాలి

రవాణా శాఖ మంత్రికి సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో సిటీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని, ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకులు ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతి పత్రం సమర్పిం చారు. సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ మాట్లాడుతూ కడప ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం కడపలో సిటీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ కు రెండు వైపులా ఉండే ప్రధాన రోడ్లు ఎత్తు పెరిగిన నేపథ్యంలో బస్టాండ్ ప్రాంగణములో వర్షపు మురుగు నీటితో,అక్కడక్కడ మురికి కుంటలుగా, కంపచెట్లతో దోమలకు నిలయంగా మారిన నేపథ్యంలో బస్టాండు ప్రాంగణమంతటిని పరిశుభ్రం చేసి ఎత్తు పెంచి ఆర్టీసీ బస్టాండును అభివృద్ధి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నూతన ఆర్టీసీ గ్యారేజ్ ని పరిపూర్తి చేసి అద్వాన్న దుస్థితి లో ఉన్న పాత గ్యారేజ్ లో ఇబ్బం దులు పడుతున్న కార్మి కులకు న్యాయం చేయాలన్నా రు. ఆర్టీసీ బస్సుల విడి భాగాల కొరత లేకుండా బస్సుల మార్గమధ్యంలో ఆగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ పాత బస్టాండ్ అద్వాన దుస్థితిలో ఉందని, మరమ్మత్తులు చేపట్టి మౌలిక వస తులు కల్పించాలని వారు కోరారు. ఆర్టీసీ సమస్య లపై సిపిఐ నాయకుల విన్నపంపై మంత్రి సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దె మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, లింగన్న, అంకుశం,రాముడు పాల్గొన్నారు.

సంతోషంగా స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు పల్లె ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో, దూర ప్రాంతాల్లో, వివిధ ప్రదేశాలలో స్థిరపడిన బాల్య మిత్రులు అందరూ ఒకే చోట చేరి ఆనం దంగా గడిపారు. జమ్మలమడుగు పట్టణంలోని పి.ఆర్ హైస్కూల్లో చదువుకున్న స్నేహితులు ఆదివా రం రోజు పట్టణంలో ఒక చోట కలిసి ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలుతెలుపుకున్నారు. అలాగే తమ బాల్య మిత్రులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న మన పి.ఆర్ హైస్కూల్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమతో పాటు చదువుకున్న మిత్రులు ఎవరైనా ఇబ్బందుల్లో, కష్టాల్లో ఉంటే వారి కుటుంబాలకు మిత్రులంతా కలిసి తమ వంతుగా ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారు. ఆపద సమయాల్లో వారికి చేయూతగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా మిత్రులు చనిపోతే వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి అందిస్తూ వారి కుటుంబీ కులకు నగదు రుపేనా, వస్తు రూపే నా, సహాయం చేస్తూ ఆదుకుంటున్నారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా తమ తోటి విద్యార్థులకు, తమ మిత్రులకు తమ చుట్టుపక్కల వారికి ఏదో ఒక అవసరం గానీ ఇబ్బందులలో గాని ఉంటే వారికి సహాయ సహకారా లు అందించాలని అదే మానవత్వం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన పిఆర్ హైస్కూల్ సొసైటీ సభ్యులు మరియు బాల్యమిత్రులు పఠాన్ ఖాజా షరీఫ్ ఖాన్, శ్రీనివాసులు, కోవెలకుంట్ల ఖాజా మొహిద్దీన్, అనంతగిరి నరసింహులు, బేపారి మహమ్మద్ మజహర్ అలీ, మార్తల జయవర్ధన్ రెడ్డి, పిట్టా రాముడు, హరి తదితర బాల్యమిత్రులు దాదాపు 30 మంది పాల్గొని స్నేహితుల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 167 జాతీయ రహదారిపై ఇందిరమ్మ కాలనీ వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొన్న స్కూటర్ దువ్వూరు మండలం నెలటూరు చెంది ఒక యువకుడు దుర్మరణం, ఇంకొకరికి తీవ్ర గాయాలు 108 లో కడప ఆసుపత్రికి తరలించారు. మైదుకూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు దువ్వూరు మండలం నేలటూరు కు చెందిన చందు, రాజేష్ లుగా గుర్తింపు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

నీరు విడుదల

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరు నుంచి కొండపేట వరకు గల కె. సి.కెనాల్ ప్రధాన కాలువ నుంచి బుద్దాయపల్లి, సిద్ధాం తిపురం, నందిపాడు,అగ్రహారం, సుంకేసుల మరియు బీచువారిపల్లి గ్రామాల పరిధిలోని కె.సి. కె. కెనాల్ 1 వ నెంబర్ కాలువ ద్వారా సుమారుగా 2940 ఎకరాల ఆయకట్టు కు నీళ్లు వదలడము జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం పి టి సి అయిన డి.ఎస్.చంద్ర భాస్కర్ రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, రామాంజనేయుల రెడ్డి, సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, గజ్జల సుబ్బారెడ్డి, వెంకట రమణ, చిన్న సుబ్బయ్య, వెంకట సుబ్బయ్య,వెంకటేష్, రిజ్వాన్, రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: రాయచోటి పట్టణంలోని ఫయాజ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం చిన్నమండెం మండలం చాకిబండ కు చెందిన ఆర్టీసి మహబూబ్ బాషా కుమార్తె వివాహం నూర్- ఏ- చమీ, షేక్ అస్లమ్ ల వివాహ వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూ వరులకు ఆయన వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో వివాహానికి హాజరైన ముస్లీం మైనార్టీ సోదరులను ఆయన అప్యాయంగా పలకరించి పలు అంశాల గురించి వారితో మాట్లాడారు

తడి చెత్త పొడి చెత్త ద్వారా సంపద సృష్టి

విశాలాంధ్ర-రాయచోటి : గ్రామ ప్రజల సహకరించి తడి చెత్త పొడి చెత్త ద్వారా సంపద సృష్టించవచ్చని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జున చారి తెలిపారు. వీరబల్లి మండలం మట్టి పంచాయతీలో ఆదివారం తడి చెత్త పొడి చెత్త బుట్టలను గ్రామ ప్రజలకు అందజేశారు. తడి చెత్తను ఒక బుట్టలో పొడి చెత్తను ఇంకొక బుట్టలో నింపాలని, ఈ రెండు బుట్టలను గ్రామపంచాయతీ క్లాప్స్ మిత్రాలు ప్రజల ఇండ్ల వద్దకు వచ్చి తడి చెత్త పొడి చెత్తను తీసుకెళ్లి సంపద సృష్టి కేంద్రాల్లో నిల్వచేసి అక్కడ విలువైన కంపోస్ట్ ఎరువును తయారు చేసి తిరిగి రైతులకు అందజేయడం జరుగు తుందన్నారు. మండల అభివృద్ధి అధికారి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సహకరించి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు బుట్టలో నింపాలని ప్రజ లకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గ్రామ సేవల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మోడల్ లక్ష్మయ్య మాజీ సర్పంచ్ నాగము నిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి వరప్రసాద్, గ్రామ నాయకులు ఎంకే జయచంద్ర, ఎస్.జగదీష్, రామ్మూర్తి, క్లాప్స్ మిత్రాలు, పాల్గొన్నారు.

ధోబిఘాట్‌ను పునర్ నిర్మించాలి

విశాలాంధ్ర-కడప : 2019 ఎన్నికల్లో అట్లూరు గ్రామానికి చెందిన60 కుటుంబాల రజకులు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారని అట్లూరు లో నిర్మించిన ధోబి గాట్ ను కొందరు ఉద్దేశ పూర్వకంగా వైఎస్ఆర్సిపి నాయకులు పగలగొట్టారని ఈ విషయమై అప్పట్లో సంచలనంగా మారిన ఆరోజు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని అట్లూరు తెలుగు దేశం పార్టీ రజక నాయకుడు పుట్లంపల్లి. వెంకటయ్య, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ లు విమర్శించారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీ సాధించగలి గిందని గత ప్రభుత్వంలో దోబీ గాట్ ,ను పగలగొట్టి ,మోటారు పైపులను దొంగలించిన వైఎస్ఆర్సిపి నాయకు లు లను కఠినంగా శిక్షించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, దోబీ గాట్ ను పునర్ నిర్మించి రజకులకు వృత్తి రీత్య గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో దుదంకారం మద మెక్కి రజకులను, ఎస్సీలను ఇబ్బంది పెట్టి రాజ్యమేలారని ఇప్పుడు వారి ఆటలు సాగక తోక ముడుచుకొని ఉండారని అట్లూరు మండల రజక తెలుగుదేశం పార్టీనాయకులు పుట్లంపల్లి .వెంకటయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకీ రిషికేశవ లు నాయకులు అన్నారు.

శ్రీశైలం డ్యాం ప్లంజ్ పూల్‌ను తక్షణం పూడ్చివేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీశైలం డ్యాం కింద ఏర్పడిన ప్లంజ్ పూల్‌ను తక్షణం పూడ్చి వేయాలని, అలా కానీ పక్షంలో శ్రీశైలం డ్యాం కూలిపోయే ప్రమాదం ఉందని, కేంద్రం మరియు రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేష్, తెలంగాణా ఈ భారీ గొయ్యిని పూడ్చి రాయలసీమ రైతాం గానికి ఏర్పడ్డ ప్రమాదాన్ని తొలగించాలని రాయల సీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఒక ప్రక టనలో కోరారు. 2009లో భారీ వరదల కారణంగా 2500000 క్యూసెక్కుల వరదలు శ్రీశైలం డ్యాం గేట్లు పైన నుండి ప్రవహించిందని, దాని వలన 45మీటర్ల లోతులో, 400మీటర్ల పొడవు, 270మీటర్ల వెడల్పుతో భారీ గొయ్యి ఏర్పడిందని, దీనివలన భవిష్యత్తులో భారీ ప్రమాదం పొంచి ఉందని, నాగార్జున సాగర్ కొట్టుకొని పోయే ప్రమాదం కూడ ఉందని, ఇప్పటికే రాయలసీమలో శ్రీశైలం డ్యాం నీళ్లను నమ్ముకొని నారుమళ్లు పోశారని, రాయలసీమ రైతాంగాన్ని కాపాడాలని ప్రతాప్‌రెడ్డి అన్నారు.

మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో పాటు వారిని సురక్షితంగా గమ్యస్థానా లకు చేర్చాలనే సదుద్దేశంతోనే.. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అద్దె (హైర్) బస్సుల సేవలను విని యో గిస్తోందని రాష్ట్ర రవాణా, యువజ న క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలి పారు. ఆదివారం కడప ఆర్టీసీ నూతన గ్యారేజీ ప్రాంగణం లో కడప రీజన్ లోని వివిధ డిపోలకు చెందిన 18 నూతన బస్సుల ప్రారంభోత్స వానికి రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆయన తో పాటు కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి హాజరయి రిబ్బన్ కట్ చేసి బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి ప్రయాణి కులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా మరిన్ని నూతన ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో అద్దె బస్సులకు ప్రభుత్వం టెండర్లు పిలి చిందని ప్రభు త్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే సుమారు 1400 నూతన బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయని, ఇప్ప టికే సుమారు 400 బస్సులు సర్వీసులు అందిస్తున్నామ న్నారు. ప్రస్తుతం కడప డిపో నుండి 18 నూతన బస్సు సర్వీసులు వివిధ ప్రాంతాలకు ప్రజారవాణా సర్వీసులను ప్రారం భించడం జరిగిందన్నారు. ఇందులో రెండు ఇంద్ర, ఒక సూపర్ లగ్జరీ, మిగతా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, డీలక్స్, బస్సులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, బద్వేల్, జమ్మలమడుగు నియోజక వర్గ తెదేపా నాయకులు విజయమ్మ, భూపేశ్ రెడ్డి, ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ లక్ష్మీ భాస్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ,ఎపి హైయర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలగిరి భాస్కర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, గివింద్ రెడ్డి, పారిశ్రామికవేత్త గరుడాద్రి, జిల్లాలోని 6 డిపోల డిపో మేనేజర్లు, అద్దె బస్సుల యజమానులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర - సుండుపల్లె :మండల కేంద్రంలోని వినాయక నగర్ లో అద్దె ఇంటిలో నివాసముంటున్న రెడ్డప్పఆచారి(బాబు)అనే కార్పెంటర్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి లక్షా 50 వేలు రూపాయలు ఆస్తి నష్టమైనట్లు బాధితులు తెలిపారు.దింతో రెవిన్యూ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు,ఆదివారం ఉదయం రెడ్డప్పచారి భార్య కంటి పరీక్షల కోసం రాయచోటికి వెళ్లగా రెడ్డప్ప ఆచారి తన కోయపని (కార్పెంటర్) కూలి పని చేసుకునేందుకు వెళ్ళడంతో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు వ్యాపించి ఇంట్లోని బీరువాలో ఉన్న 15 వేలు నగదుతో పాటు బట్టలు కూలరు కబోర్డులు వస్తువులన్నీ కాలిపోయాయని,ఆవేదన వెక్తం చేసారు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పూలే మండల్ బీసీ భవనం సాధన కమిటీ సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో పూలే మండల్ బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణ సాధన కొరకు కమిటీ అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో సమావేశము జరిగింది. ఈ సందర్భంగా జెట్టి బోయిన సింగరయ్యయాదవ్ మాట్లా డుతూ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలు సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు గాని చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకొనుటకు గాని నియోజకవర్గ స్థాయి లో బద్వేలు పట్టణంలో బీసీ భవనము ప్రభుత్వాలు నేటికీ నిర్మించకపోవడం చాలా శోచనీయం.బి.సి ల అభివృద్ధి సంక్షే మానికి కట్టుబడి ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం పాలన రావడం బీ.సీ ల అందరి అదృష్టంగా భావిస్తున్నాము. ఎన్నికల మ్యానిఫెస్టో లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలలో అన్ని నియో జకవర్గాలలో బీసీ భవనాలు నిర్మిస్తామని చెప్పడం జరిగింది. తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం బద్వేలు పట్టణంలో బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కె. విజయమ్మ కడప జిల్లా టిడిపి యువ నాయకులు బద్వేల్ నియోజక వర్గం సమన్వయకర్త కె. రితీష్ రెడ్డి గార్ల ఆశీస్సులతో బద్వేల్ పట్టణంలో బీసీ భవన నిర్మాణం జరుగుతుందని నమ్మకాన్ని వెలిబుచ్చారు. బాల చెన్నయ్య,కత్తి.బ్రహ్మయ్య లు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం కాలంలో బద్వేలు స్థానిక ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి అనేకసార్లు బీసీ భవన నిర్మాణానికి స్థల సేకరణ చేయించవలసినదిగా వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి ప్రయోజనం లేదని, 2016వ సంవత్సరం ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీ.సీ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో మరియు నియోజక వర్గాల లో ఒక ఎకరం అనువైన ప్రభుత్వ స్థలంలో బీ.సీ భవన నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆనాటి సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా బీసీ భవన నిర్మాణాలు జరగలేదని, బీ.సీ ల ప్రభుత్వముగా పేరుగాంచిన తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా బద్వేల్ పట్టణంలో బీ.సీ భవనానికి అనువైన ఒక ఎకరం స్థలం కేటాయించి భవన నిర్మాణం చేస్తారని నమ్మకాన్ని వెలిబు చ్చారు. అనంతరం భావన సాధన సమితి ప్రధాన కార్యధర్శి కార్యాచరణ తెలుపుతూ 6మండలాలలో సభ్యత్వ నమోదు, బ్యాంక్ సంయుక్త అకౌంట్, సంస్థ రిజిస్ట్రేషన్ లతో బాటుగా ఈ మాసము 7వతేదీన జాతీయ బి.సి.రిజర్వేషన్లపై కమీషన్, మండల్ కమీషన్ చైర్మన్ బి.పి.మండల్ గారి జయంతి ఘన నిర్వహణతో బిసిభవన సాధన కార్యాచరణ ను ఉధృతం చేయాలని నిర్ణయించారు. బి.సి గురుమూర్తి, అధ్యాపకులు నీరు గుడ్డి.సంటెయ్య యాదవ్, ప్రిన్సిపాల్ లు హనుమంత రాజు, చలపతి మరియు కొలవలి వేణుగోపాల్, మారెల్ల శ్రీనివాసులు, కాకా.సుబ్రమణ్యం, యాదవ్,వర్కింగ్ అధ్యక్షులు మిత్తికా యల రమణ యాదవ్, తంగా బాల రాజు, యస్.యన్ సుబ్బరాయుడు, కె.శింగరయ్య, చుప్పాల రంగయ్య, వడ్డమాను వెంకటరమణ, టి.రామసుబ్బయ్య యాదవ్ బద్వేలు బాలయ్య, బద్వేలు,మధు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు గంగమ్మ తల్లిని దర్శించుకున్న చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆషాడ మాసం ఆదివారం అమావాస్య సందర్భంగా కల్లూ రు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ గంగమ్మ తల్లిని టిడిపి బీసీ నాయకులు చల్లా రాజ గోపాల్ యాదవ్ దర్శించుకున్నారు. ఆల య కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువా తో పూలమాల వేసి ఘనంగా సత్కరిం చారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ఆషాడ మాసం ఆదివారం అమావాస్య చాలా సంవత్సరాలకు ఒక్క సారి వస్తుందని ఎంతో ముఖ్యమైన రోజు అని ఈ ఆదివారం రోజు అమ్మవారికి దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఈ సంధర్భంగా తెలియ జేశారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆల య కమిటీ సభ్యులు రాజా, సుబ్రమణ్యం, శేఖర్, సుబ్బరాయుడు, వేణు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల అపన్న హస్తం

విశాలాంధ్ర- చెన్నూరు: కష్టాలలో ఉన్న చిన్ననాటి స్నేహితులకు చిరు సహాయం చేస్తూ ఆపన్న హస్తము అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది ఖాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్. మండల పరిధిలోని పత్తూరు కు చెందిన నూనె రాజు గతనెల 20వ తారీఖున గుండెపోటుతో మరణిం చాడు. వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని తనతో పాటు చదివిన2000-2001 విద్యా సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు అనుకున్నారు .తమ స్నేహితుల కష్టాలలో ఒకరికొకరు పంచుకోవాలని, పూర్తిస్థాయి లో వారి కష్టాలను తీర్చలేకపోయినా ఒకింత ఆ కష్టాలను తగ్గించేలా సహాయ సహకారాలు అందించుకోవాలని తీర్మానిం చుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ గ్రూపులోని వారు తమకు తోచినంత డబ్బులు వేసుకొని రాజు కుటుంబానికి సహాయం అందించారు. 2000-2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తన చిన్ననాటి స్నేహితులు కదిలివచ్చి అతని భార్య , కుమార్తె , కుమారుడు లకు ఆదివారం 90,000 రూపా యలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 2000- 2001 విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు నిర్మూలనపై పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మాదకద్రవ్యాలు, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటు పడదామని ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ విధ్యార్థి, యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్‌ను ఆదివారం కామనూరులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డిల తో కలిసి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ఉపాధ్యక్షులు చేతన్‌కుమార్ రెడ్డి, ప్రొద్దుటూరు టీఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ రాజేష్, డాక్టర్ జీ.వరకుమార్, మురళీ తదితరులు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడంలో విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ విధ్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ చైతన్యం చేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే కొనిఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ విధ్యార్థి యువతను డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాల నుండి మంచి సన్మార్గం వైపు నడవడం కోసం టీఎన్ఎస్ఎఫ్ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం మా బాధ్యత అని తెలిపారు.

205 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి మానవతా సేవాసంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో యన్. రవీంద్ర పర్యవేక్షణలో దాదాపు 205 మందికి డాక్టర్ వంశీ కృష్ణ,డాక్టర్ రవితేజ, గౌరీ శంకర్ ద్వారా నలందా విద్యానికేతన్ యందు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 49మందికి ఆపరేషన్స్ కొరకు తిరుపతికి ఉచితంగా తీసుకొని 6వ తేది తీసుకొని వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా మానవతా సేవా సంస్థ చైర్మన్ ఏ. యస్ బాలసుబ్రమణ్యం మానవతా కేంద్రకమిటీ సభ్యులు.. వై. ప్రసాద్ యాదవ్, కో చైర్మన్ యన్. శివశంకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి, జోన్ చైర్మన్ మహ్మద్, మండల అధ్యక్షులు రమణారావు, కోశాధికారి పి. రవిశంకర్ , జిల్లా సభ్యులు బి.రామాంజ నేయులు, యమ్. రమణ, వీరనాగిరెడ్డి, డాక్టర్ షఫీ నాయక్, పక్కిరయ్య, లయన్స్ క్లబ్ మెంబెర్స్ లయన్ పవన్ కుమార్ నాయుడు, లయన్ రామ్‌మోహన్, లయన్ వెంకటరామిరెడ్డి, లయన్ చాంద్ బాషా, పేషెంట్స్‌కు టిఫిన్, భోజనం లయన్ శివారెడ్డి, వీర నాగిరెడ్డిలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్ హాస్పిటల్ సిబ్బంది, మానవతా సిబ్బంది, లయన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్: తక్కువ ఖర్చుతో మన ఆరోగ్యం మన సొంతం అవుతుందని , అత్యాధునిక మందు లతో నయం కానీ వ్యాధులు ఆక్యుపంక్చర్ ద్వారా నయమవు తాయని కడపఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి లు అన్నారు. మొల్లప్రభ వారి సౌజన్యంతో జిబి .హెల్త్ ,వెల్ నెస్ సంస్థ వారి నిర్వహణలో .ఆదివారం కడప నగరం గురుకుల విద్యాపీఠ్ స్కూల్లో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతో షదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో. ఏవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీఈవో ఎ. వివేకానంద్, టిడిపి సీనియర్ నాయ కులు హరిప్రసాద్, అలపర్తి పిచ్చయ్య చౌదరి, హాజరయ్యారు

ఎమ్మెల్యేకు, ముక్కాకు ఘన సన్మానం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ముక్కా రూపా నందరెడ్డి ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను బాలిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు అహ్వానించి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా రూపానందరెడ్డి భక్తిశ్రద్ధలతో దేవాలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. బాలిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు పసందైన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లికార్జున్ రెడ్డి, కట్టా గుండయ్యనాయుడు సంగరాజు రవికుమార్ రాజు, పంతగాని నరసింహప్రసాద్, గజ్జల రమణారెడ్డి, తల్లెం వెంకట రమణారెడ్డి, హస్తి చంద్ర శేఖర్ రాజు, సింగమాల మహేంధర్ రెడ్డి, జోగినేని మణి, గడికోట సుబ్బరాయుడు,ముప్పాల రాజశేఖర్ రాజు, అడపాల బాలాజీ, సాలవ రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే శ్రీధర్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం రంగంపల్లి గ్రామపంచాయతీ లోని గొల్లపల్లి అరుంధతివాడలో చాలా కాలంగా త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయా న్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి, యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణం స్పందించి బోరు మోటారు పంపు తెప్పించి అమర్చి పూజలు చేసి ప్రారంభించి దాహార్తిని తీర్చి స్థానిక ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగమాల మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మహేంధర్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం గారు.. కరుణ చూపండి.!

(మొదటి పేజీ తరువాయి) పూర్తి చేసినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ద్వారా అట్లూరు మండలంలోని పంటపొలాల కు చెరువులకు నీరు అందితే ఆ ప్రాంతం సస్యశ్యామల మవ్వడంతో పాటు పాడిపంటలతో కలకలాడుతూ వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో బద్వేల్ నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటించినప్పుడు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించినప్పుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గనాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు. సూర్య నారాయణరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ బోవిల్ల.నందగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాపుదివ్వు. మల్లికార్జున్రెడ్డి, అప్పటి మండల పార్టీ అధ్యక్షుడుబోవిల్ల. అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మరో సీనియర్ నాయకులు కొత్త పు.మునిరెడ్డి, కీర్తి శేషులు బోవిల్ల. రాజగోపాల్ రెడ్డిలు రైతుల సమస్యలపై పలుమార్లు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇటువంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలుగు గంగ కాలవకు పెండింగ్ నిధులు కేటాయించి రైతు బాంధవుడుగా చెరగని ముద్ర వేసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిచేసి పెండింగ్ నిధులను మంజూరు చేయవలసిన అవసరం ఉందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా – కలెక్టర్ : తెలుగు గంగ బ్రిడ్జి నిర్మాణాల బిల్లులు విష యమై కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ ను విశాలాంధ్ర చరవాణిలో వివరణ కోరగా సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలెక్టర్ల సదస్సులో ప్రత్యేకంగా తెలుగు గంగ ,కుడికాలువ ,ఎడమ కాలువ తవ్వకాలు చిన్న చిన్న బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి దాదాపు పదిన్నర కోట్ల రూపాయల నిధులు అవసరమని, ఈ నిధులు విడుదల చేస్తే సుమా రు 12 వేలఎకరాల ఆయకట్టుకు నీటిని అదనంగా అందించగలమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బద్వేల్ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకుసాగునీటిని అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయమై ఇటీవల మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి కూడా తెలుగు గంగ కాలవ సమస్యను తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.

... సేవ చేసే ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి) మేరకు నిరు ద్యోగులకు డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యా య పోస్టులను,అలాగే మహిళా మూర్తులకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయా ణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆగష్టు 15 వ తారీకున మొదట విడతగా 100 అన్న క్యాంటీన్లతో నిరుపేదల కు ఆకలి తీర్చేందుకు సిద్ధమైందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల మండలాధికారులు, సర్పంచ్ లు,పాల్గొన్నారు.

వెలిగల్లు కుడి కాలువ నీటిని విడుదలచేసిన మంత్రి : విశాలాంధ్ర–గాలివీడు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర రవాణా, క్రీడ, యు వజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండలంలోని వెలిగల్లు జలాశయం నుండి కుడి కాలువ కు నీటిని విడుదల చేశారు.మండలంలో పర్యటించిన ఆయన వెలిగల్లు జలాశయం వద్ద కొబ్బరికాయ కొట్టి కుడికాలువ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతాంగాన్ని వాళ్ళ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సాగు, నీటిని విడుదల చేస్తున్నా మని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్లో వెలిగల్లు జలా శయం నుంచి రైతుల పంట పొలాలకు నీటిని అందించి ఆదుకుంటా మని తెలిపారు. మారు మూల గ్రామాలకు త్రాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.అయితే నీటి విడుదల విషయం మండల ప్రజలకు,రైతులకు సమా చారం ఇవ్వకపోవడం పట్ల ఆగ్రహించిన మంత్రి ప్రాజెక్ట్ అధికారుల తీరు మారకపోతే పరిస్థితి భిన్నంగా ఉంటుందని డీఈ, ఏఈపై మండిపడ్డారు.వెలిగల్లు ప్రాజెక్టు కెపాసిటీ 4.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం వెలిగల్లు జలాశయంలో 2.77 టీఎంసీలు నీరు కలదని ఇందులో ప్రస్తుతం కుడికాలువకు 30 క్యూసిక్కులు నీటిని విడుదల అవుతున్నాయని వారం తర్వాత 50 క్యూ సిక్కుల నీరు విడుదల చేస్తామని ఇలా 90 రోజుల వరకు నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు డి.ఈ శిరీష్ కుమార్ మంత్రికి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఈ సాంబశివుడు, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకయ్యతదితరులు పాల్గొన్నారు.

రుచులకు షాహి చైనీస్ ఫుడ్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : రుచులకు మారు పేరు షాహి చైనీస్ ఫుడ్ ను ఆదివారం మానస చిన్నప్పరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కడప నగరం రవీంద్ర నగర్‌లో షాహి ధర్బార్ హోటల్ అజామ్ కుమారుడు మాజీర్ అబ్దుల్లా అబ్బాస్‌లు ప్రారంభించడం ఎంతో సంతోషం దగ్గ విషయం మానస చిన్నప్పరెడ్డి అన్నారు.అనంతరం ప్రొప్రైటర్ మా షాహి చైనీస్ ఫుడ్ లో చైనీస్, ఫాహీమ్, ఐస్ క్రీమ్ మొదలగు లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజామ్, మాజీ జమాల్ వలి జావీద్, నావాబ్, రఫీక్ పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసి భూపేష్

విశాలాంధ్ర–ఎర్రగుంట్ల : కడప జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజును జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ అధికార టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భం గా భూపేష్ ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

యువతి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర–ఎర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ పరిధి ప్రకాశ్‌నగర్ కాలనీకి చెందిన సునీత (30) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలి పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

అమ్మవారి ఆశీస్సులతో సకల శుభాలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: అమ్మవారి ఆశీస్సు లతో ప్రజలకు సకల శుభాలు కలగా లని పట్టణంలోని వేంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ కు చెందిన చిన్న పిల్లలు వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి రెడ్డి, వైద్యు రాలు సీయస్ భువనేశ్వరి లు ఆకాంక్షిం చారు. చౌడేశ్వరి దేవి జన్మదినం పురస్కరిం చుకొని ఆదివారం పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో వారు అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారి దర్శనం కోసం ఆలయానికి వచ్చిన మహి ళలకు వారు పసుపు,కుంకుమ, జాకెట్లతో పాటు పండ్లను అందజేశారు.

మోడీ ప్రభావిత సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతికించండి

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యమాన్ని జయప్రదం చేయండి

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమాల సుదర్శనం మాలలకు పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె:ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలమహానాడు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ యమాల సుదర్శనం తెలిపారు. గత 25 సంవత్సరాలుగా వర్గీకరణ జరగాలని మాదిగ సామాజిక వర్గం వర్గీకరణ నాహేతుకమైనది కాదు దళితులని విడదీయడం మేగాక ఓట్ల రాజకీయం రాజ్యాంగ విరుద్ధమని మాలసమాజికవర్గం పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓట్ల రాజకీయాలతో మాల మాదిగల్ని నిట్టనిలువున చీల్చడం జరిగిందన్నారు.మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయు పీవి రావు, చెన్నయ్య లు సుప్రీంకోర్టుకు వెళ్లి 2004లో ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం లేదని తీర్పు పొందడం జరిగిందన్నారు. నేడు ప్రధాని మోడీ అధికార దర్పంతో తిమ్మని బొమ్మని చేసి వర్కింగ్ చేస్తే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. మనువాద తీర్పుపై దేశవ్యాప్తంగా మాలలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకిస్తున్నారన్నారు.మన ప్రజాస్వామ్య పోరాటంలో భాగంగా ఆగస్టు 5న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాల మహా నాడు ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమానికి మాలలకు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని యమాల సుదర్శనం కోరారు.

ముగిసిన విరాట పర్వం పఠనం

విశాలాంధ్ర-పులివెందుల:స్థానిక శ్రీవారి ఆలయంలో గత నెల 6వ తేదీన ప్రారంభించిన విరాటపర్వం పఠనం ఆదివారం ముగిసింది. ముఖ్యంగా వర్షంకోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. పూర్వపు రోజుల్లో కరువు కాటకాలు సంబవించిన సమయంలో విరాటపర్వం పఠనం చేసేవారు. చివరిరోజున వేముల మండలం కెకె కొట్టాల గ్రామ సర్పంచు రంగనాథ్, శేషయ్యలు విరాట పఠనం చేశారు. అలాగే మధ్యరాజ్యంలో నివసిసిస్తున్న విరాట మహారాజు పాలనలో అక్కడి ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేదని విరాటపర్వం చెబుతోంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులకుపైనే కావస్తోంది.ఇంత వరకు చినుకు జాడలేదు. అడపాదడపా వస్తున్న వర్షాలు రైతులను సంతృప్తినివ్వలేదు. ఈ విరాట పర్వం పఠనం ద్వారా మరిన్ని బలమైన వర్షాలు రావాలని ఆశిద్దాం. కార్యక్రమాన్ని గీతామందిరం. ధర్మ ప్రచార సమితి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు, విశ్రాంత అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నూతన ఆర్టీసీ బస్సులను తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఆదివారం కడప ఆర్టీసీ డిపో నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి బస్సులను ప్రారంభించారు. జమ్మలమడుగు డిపో మేనేజర్ ప్రవీణ్ పుష్పగిచ్చుమించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను ఏపీఎస్ఆర్టీసీ అందించాలని ఆకాంక్షించారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులు ప్రయాణించాలన్నది ప్రజల నమ్మకమన్నారు. జమ్మలమడుగు ఆర్టీసీ డిపోకు మరిన్ని బస్సులను కేటాయించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి రోడ్డును ప్రారంభించిన కడప ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వై జంక్షన్ దగ్గర ఇండియన్ బ్యాంక్ రోడ్డు 11 వ డివిజన్ లోని శ్రీనివాస్ రాజు ఇంటి సందులో సీసీ రోడ్డును టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో వ్యవస్థలు అస్తవ్యస్తమయాయని సరిగా పనులు చేయలేదని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులను కాంట్రాక్టర్ను పిలిచి లెవెల్స్ చూసి రోడ్డు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసరాజు, దాసరి సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ గోవింద్ సుబ్బయ్య, డి ఇ.కిరణ్ , ఏఈ స్వరూప రాణి కాంట్రాక్టర్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

ధరలు వెలవెల.! చీనీ రైతుల విలవిల.!!

విశాలాంధ్ర-పులివెందుల: ఆరుగాలం కష్టించే అన్నదాతలను ప్రకృతి వైపరీత్యాలు ఏదో రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. ఏ పంట వేసినా సక్రమంగా ఇళ్ల చేరుతుందన్న నమ్మకం రైతుల్లో సన్నగిల్లింది. ఇదే తరహాలో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా చీనీ రైతుల పరిస్థితి తయారైంది. ధరలు ఒక్కసారిగా పతనం కావడంతో రైతు విలవిలలాడుతున్నారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి చీనీ పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు.దిగుబడి చేతికందే సమయానికి ధరలు కుప్ప కూలడంతో సాగు రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ప్రస్తుతం టన్ను ధర రూ.19 నుంచి రూ 20వేల వరకు పలుకుతోంది. రెండు నెలల క్రితం రూ.30నుంచి రూ 40 వేల వరకు ధరలు పలికాయి. వివిధ కారణాల నేపథ్యంలో ఆశించిన స్థాయిలో ధరలు లేకపోవడం చేనీ రైతులు నష్టాల బాట పయనిస్తున్నారు. ప్రస్తుతమున్న ధరలతో బేరిజు వేసుకుంటే కనీసం పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి ఉంది. వర్షాకాలం కావడంతో ధరలు తగ్గాయని పలువురు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. కృష్ణాజిల్లాలో అందుబాటులో ఉన్న కారణంగా పులివెందుల నియోజకవర్గ పరిధిలో చీని సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పులివెందుల నియోజకవర్గ పరిధిలో సినీ సాగు విస్తీర్ణం వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందుల మండల పరిధిలో 6 హెక్టార్లు, అదే అలాగే లింగాల మండలంలో 122 హెక్టార్లు, సింహాద్రిపురం మండల పరిధిలో 17 హెక్టార్లు, ఊరు మండల పరిధిలో 18 హెక్టార్లు, వేంపల్లి మండల పరిధిలో 50 హెక్టార్లు, మండల పరిధిలో 48 హెక్టార్లు చొప్పున సాగ వుతున్నట్లు ఉద్యాన అధికారులు వెల్లడిం చారు. ప్రతి ఏటా రెండుసార్లు చీని కాయ లు కాపు వస్తాయి. సాగుకు వేలాది రూపాయలు చొప్పున పెట్టుబడి వెచ్చించాల్సి ఉంది. గతంలో వ్యాపారుల ఆధ్వర్యంలో రైతులు చీనీ కాయలను విక్రయిం చేవారు. దీనివల్ల రైతులకు షూట్ బెడద ఉండేది. అంటే 10 టన్నులకు రెండు టన్నులు షూట్ పేరి ట వ్యాపారులకు ఉచితంగా అప్ప జెప్పాల్సి ఉంది. నా కాలం పాటు రైతులు షూట్ సమస్యను ఎదుర్కొన్నారు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అవి నాష్ రెడ్డిల దృష్టికి క్యూట్ సమస్యను చీని రైతులు తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన అప్పటి సీఎం జగన్ ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డిలు క్యూట్ నివారణకు కృషి చేశారు. అలాగే చీని కాయలు పులివెందుల ప్రాంతంలోనే విక్రయించుకునేలా కృషి చేశారు. ఫలితంగా మూడేళ్ల క్రితం పులివెందుల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జంబో షెడ్ ఏర్పాటు చేశారు. పులివెందుల ప్రాంతం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల రైతులు కూడా ఇక్కడ చీనీ కాయలను విక్రయించుకునే సౌకర్యం కల్పించారు. కానీ దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వడన్నా సొంతంగా చేని రైతుల పరిస్థితి తయారైంది.

ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 196.04 టన్నులు వచ్చాయి. కనిష్ఠ ధర: రూ.10,100, మధ్యస్థ ధర : రూ.14, 100లు అలాగే అధిక ధర రూ.19,100లు చొప్పున క్రయ విక్రయాలు సాగినట్లు అధికారులు వెల్లడించారు.

స్నేహమేరా జీవితం..స్నేహమేరా శాశ్వతం

విశాలాంధ్ర-పులివెందుల: స్నేహిమేరా జీవితం స్నేహమేరా శాశ్వతమంటూ పులివెందుల పట్టణంలో పూర్వపు విద్యార్థులు ఒకచోట చేరారు. వీరందరూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలల్లో కూడా పాల్గొంటూ ఉంటారు. స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ఒకచోట చేరి ఒకరికొకరు యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో 1983 బ్యాచ్ అలాగే ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివిన వారున్నారు. చిన్ననాటి స్నేహాలను ఎప్పటికీ వదలుకోలేమని వారు వ్యాఖ్యానించారు.

మదనపల్లి అభివృద్ధి సహకరించండి

విశాలాంధ్ర-రామసముద్రం :మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర చేనేత దౌలి శాఖ బీసీ సంక్షేమ మంత్రి సబితను ఆదివారం కలిసినట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యానిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాటాడుతూ ఇప్పటికే మదనపల్లె గత ప్రభుత్వ పాలకుల భూకబ్జాలకు సర్వం కోల్పోయిందని పేర్కొన్నారు. అన్ని రంగాలలోనూ నియోజకవర్గంకు చేయూతనివ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు ఆమె సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండికోట గణేష్ బాబు, మస్తాన్,రాజంపేట పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, రాటకొండ మైథిలమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పూర్వ అధ్యక్షులకు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం పూర్వ అధ్యక్షులకు సన్మానం లభించింది. వీరందరూ గతంలో వాసవిక్లబ్ అధ్యక్షులుగా వారి సేవలతో పాటు వాసవిక్లబ్ అభివృద్ధికి, ఆర్యవైశ్య సంక్షేమానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారు. ఈ నేపథ్యంలో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని వారిని సత్కరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భాగవత పండితులకు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని శ్రీవారి ఆలయంలో ఆదివారం భాగవత పండితులకు సన్మానం నిర్వహించారు. ఇక్కడ నెలరోజుల పాటు విరాట పర్వం పఠనం కోసం పూర్తి సహాయ సహకారాలు అందించిన నేపథ్యంలో వారికి ఈ సత్కారం లభించింది. ప్రతి మనిషి యోగా, ధ్యానంతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవాన్నదే భాగవత భక్త సమాజం ఉద్దేశమని సీనియర్ పాత్రికేయులు యాగంటి బాలకృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. భాగవతం, భారతం, రామాయణం వింటే పుణ్యం లభిస్తుందన్నారు. లోక కల్యాణం కోసం ఏర్పాటు చేసే ఇలాంటి భక్తి కార్యక్రమాలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేవీపల్లె జెడ్పీటీసీ సభ్యురాలు గజ్జెల శృతి ఇంటిపై దాడి

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు నియోజకవర్గంలోని కేవీపల్లె జెడ్పీటీసీ సభ్యురాలు గజ్జెల శృతికి చెందిన ఇంటిపై దాడి చేసిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. జెడ్పీటీసీ గజ్జెల శృతి ఆదివారం రాత్రి కేవీపల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి. జెడ్పీటీసీ గజ్జెల శృతి తోపాటు ఆమె భర్త గజ్జెల శ్రీనివాసులురెడ్డి. తమ పిల్లల చదువు నిమిత్తం నెల రోజుల ముందు నుంచి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో శనివారం రాత్రి గాలివారిపల్లె పంచాయతీ తిప్పన్నగారిపల్లెకు చెందిన గాలి రెడ్డెయ్యనాయుడు కుమారుడు గాలి ఆనంద్నాయుడు(జేసీబీ ఆనంద్) మద్దిపట్ల వెంకటరమణనాయుడు కుమారుడు జయరామనాయుడు తోపాటు 20 మంది అనుచరులతో కలసి ఇంటిపై రాళ్లు దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో కిటికీ అద్దాలు పగిలినట్లు తెలిపారు. అలాగే గర్నిమిట్ట పెట్రోల్ బంక్ వద్ద తమ కారు షెడ్డును కూల్చివేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైకాపా కార్యకర్త తారకనాథ కిడ్నాప్

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు పట్టణంలో కె.విపల్లికి చెందిన వైకాపా కార్యకర్త కిడ్నాప్ దిగువ వగళ్లకు చెందిన వైకాపా కార్యకర్త తారకనాథ రెడ్డి కిడ్నాప్ ఆపై దాడి,దాడిలో రెండు కాళ్ళు విరిగినట్లు సమాచారం.కె.వి.పల్లె టిడిపి నాయకులే కిడ్నాప్ చేశారంటున్న వైకాపా శ్రేణులు తారకనాథ రెడ్డి ఆచూకీ కోసం ఆరా తీస్తున్న వైకాపా లీడర్స్. పీలేరు పట్టణంలో జరిగిన కిడ్నాప్ దాడి ఘటనపై సమాచారం అందుకుని పీలేరు పోలీసులు గాలిస్తున్నారు.ఈ మేరకు కిడ్నాప్ అయిన వైకాపా కార్యకర్త తారకనాథ రెడ్డిని 108 ద్వారా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

శ్రీభువన విద్యాలయం కరస్పాండెంట్ జి.రమాదేవి

విశాలాంధ్ర-పీలేరు: దేశ నిర్మాణం, అభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ జి.రమాదేవి అన్నారు. శనివారం టిసిఎస్ కంపెనీ ఆధ్వర్యంలో పీలేరు మండలం పీలేరు పట్టణంలోని శ్రీ భువన విద్యాలయం నందు 6నుంచి 10వ తరగతి వరకు గల విద్యార్థులకు దేశ నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి.ఉమా రమాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను అన్ని రంగాల్లోనూ నైపుణ్యం సాధించే దిశగా దోహదపడుతున్నామని తెలిపారు.ఈ పోటీల్లో మంచి ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గుణలక్ష్మి, టిసిఎస్ సంస్థ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు కృష్ణకుమారి, సుహాసిని, నారాయణ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మంత్రి రాంప్రసాదరెడ్డికి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోసుబాబు, రామమూర్తి వినతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకుని, ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రిని ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ కార్యదర్శి యన్. రాజశేఖర్ కోరారు. కడప బస్ స్టేషన్‌లో నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డిని కలసి ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ 8 ప్రధాన డిమాండ్లతో వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా మంత్రికి వారు సమస్యలు తెలుపుచూ గత అయిదు సంవత్సరాలుగా రద్దు చేసిన సర్వీసులు పునరుద్ధరణ చేయాలని కొత్త బస్సుల కొనుగోలుకు సహకరించాలని కోరారు. పెద్ద సంఖ్యలో ఖాళీగా వున్న డ్రైవర్, కండక్టర్, గ్యారేజీ, క్లరికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని విలీనం పేరుతో రద్దు చేసిన ప్రయోజనాలు పునరుద్ధరణ చేయాలని కోరారు. ఆర్టీసి ఉద్యోగులుకు విలీనం పేరుతో గత ప్రభుత్వం రెఫరల్ ఆసుపత్రుల వైద్య సౌకర్యాలను తొలగించి ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యసౌకర్యాలకు దూరం చేసింది. ప్రస్తుతం ప్రతి ఉద్యోగికి రూ.225 నుండి రూ. 300లు వరకు జీతాల నుండి రికవరీ చేస్తూ ఇ.హెచ్.యస్ ను ప్రవేశపెట్టినా ఏ ఒక్క ఉద్యోగికి కూడా సరైన వైద్య సౌకర్యాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. తమరు మా విజ్ఞప్తిని పరిశీలన చేసి పాత స్కీమ్ ను పునరుద్ధరించమని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆర్టీసీలోని ఉద్యోగుల పనిష్మెంట్ల విషయంలో క్రింది స్థాయి సిబ్బంది, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించుటకు అప్పటి వీసీ అండ్ ఎండి సురేంద్రబాబుని కోరగా వారు నష్ట నివారణకు ఒక కమిటీని నియమించి ఆ కమిటీ యొక్క నివేదిక ఆధారంగా జారీచేసిన ఉద్యోగ భద్రత సర్క్యులర్ నెంబర్: 1/2019 ను అమలుచేసి ఉద్యోగులకు భద్రత కల్పించగా, గత ప్రభుత్వం విలీనం పేరుతో ఆ సర్క్యులర్ ను నిలుపుదలచేసినదని పర్యవసానంగా క్రింది స్థాయి ఉద్యోగులు ముఖ్యంగా డ్రైవర్లు మరియు కండక్టర్లకు ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను పరిగణలోకి తీసుకొనకపోవడం వలన విపరీతమైన పనిష్మెంట్లకు గురవుచున్నారని, గత ప్రభుత్వం నిలుపుదల చేసిన సర్క్యులర్ నెంబర్:1/2019ను సంస్థ, ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా తిరిగి అమలుచేయమని కోరారు. గత అయిదు సంవత్సరాల కాలంలో ఆర్టీసిలో కారుణ్య నియామకాలు తప్ప అసలు నియామకాలే జరగలేదని దీంతో కండక్టర్లు, డ్రైవర్లు, మెయింటెనెన్సు సిబ్బంది పోస్టులకు వేల సంఖ్యలో ఖాళీలు వున్నా బర్తీచేయలేదని ఆర్టీసిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వంతో అనుమతులు తీసుకొని ఆర్టీసిని ఆదుకోవాలని మంత్రిని కోరారు. హెడ్ ఆఫీస్ నుండి ఎలాంటి అనుమతి లేకుండా గత ప్రభుత్వ పెద్దల సిపారసులతో జిల్లాలో కొంతమంది అధికారులు జూనియర్లకు ఓ.డి డ్యూటీలు కేటాయించారని రాజకీయ పలుకుబడితో కొనసాగిస్తున్న ఓ.డిలను రద్దు చేసి, అవసరమైన చోట సీనియారిటీ ప్రకారం ఓ.డి. డ్యూటీలు ఇప్పించమని కోరారు. 2018-2019 సంవత్సర కాలంలో ఆర్టీసీ ఉద్యోగుల సొంత డబ్బులతో నిర్మించుకొన్న కడప ఆర్టీసీ హాస్పిటల్‌కు ఆర్టీసీ బస్ స్టేషన్ కు వై.ఎస్.ఆర్ పేరు పెట్టారు. ఆ పేరు తొలగించాలని కోరారు. అలాగే కడప ఏరియా హాస్పిటల్ నందు గత ప్రభుత్వ రాజకీయ పార్టీ పెద్దల సిఫార్సుల మేరకు అవుట్సోర్సింగ్ పద్ధతిలో డాక్టర్లను మరియు హాస్పిటల్ నందు అవుట్సోర్సింగ్ సిబ్బందిని నియామకం చేయడం జరిగినదని ఆ నియామకాలను పరిశీలన చేసి అర్హులైన డాక్టర్లను సిబ్బందిని నియమించాలని కోరారు. 2009 సంవత్సరంలో ఉమ్మడి కడప జిల్లాలో సెలెక్టు అయిన కండక్టర్లు కర్నూలు-అనంతపురం జిల్లాల్లో గత 7 సంవత్సరాలనుండి పనిచేయుచున్నారని వారిని కడప జిల్లాకు తీసుకొని వచ్చుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నాయకులు పి.నాగభూషణం రెడ్డి, మనోహర్ రెడ్డి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్ జోనల్, జిల్లా, ఆరు డిపోల నాయకులు సుబ్బారెడ్డి, రాము, బాలవేంకటేష్, బి.వెంకటరమణ, ఆర్.యస్.రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నీలకంఠారెడ్డి, బి.ఆర్.జి.రెడ్డి, మక్బుల్, టి.పి.మునయ్య, మరియు జిల్లాలోని ఆరు డిపోల నాయకులు, నాన్ ఆపరేషన్ మూడు యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు కార్యకర్తలు హాజరై సమావేశం జయప్రదం చేశారు.

మాజీ సమాచార హక్కు కమిషనర్ ఇంతియాజ్ మహమ్మద్ ను కలిసిన మంత్రి

విశాలాంధ్ర -గుర్రంకొండ : ఉమ్మడి రాష్ట్ర మాజీ సమాచార హక్కు చట్టం కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గుర్రంకొండ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాంప్రసాద్ రెడ్డి కి సాధారణ ఆహ్వానం పలికిన ఇంతియాజ్ అహ్మద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అన్నమయ్య జిల్లా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి టీడీపీ కార్యకర్తలకు తెలిపారు. ఇలాంటి సమయంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ పెట్రోల్ బంక్ యజమాని బాబా, మౌలా చిన్న బాబ్జాన్, ఇహసన్ , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసనను జయప్రదం చేయండి

మాల విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షులు మాల తోటి నరేష్

విశాలాంధ్ర- పీలేరు :మదనపల్లిలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శన్ ఆధ్వర్యంలో నేడు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మహా ధర్నానిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మాలలు హాజరుకావాలని రాయలసీమ మాల విద్యార్థి సంఘం అధ్యక్షులు మాల తోటి నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వర్గీకరణ పేరుతో అధికారంలో ఉన్న పార్టీలు అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని అందులో భాగంగానే సుప్రీం కోర్టు చే వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇప్పించడం చాలా బాధాకరమన్నారు గతంలో వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన దానిని పక్కనపెట్టి అధికార అహంకారంతో నేడు కూటమి అండదండలతో వర్గీకరణకు అనుకూల తీర్పునివ్వడం చూస్తుంటే రాబోయే కాలంలో రిజర్వేషన్లకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని వారు ఆవేదన చెందారు ఈ సుప్రీంకోర్టు తీర్పు పైన ఉత్తర భారతదేశం అంతా అట్టుడుగుతుందని ఈ విధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మా తరపు సుప్రీం న్యాయవాదులంతా 9వ బెంచ్ అప్పీలకు వెళ్ళనున్నారని వారు అన్నారు ఈ నేపథ్యంలో ఈ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ద్వారా మాలల స్వరం వినిపించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాల విద్యార్థి నాయకులు మద్దెల వినోద్ , దుబ్బ శివ, హేమంత్ కుమార్, రూపేష్, చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రులుగా యస్‌పియస్ హాస్పిటల్ వైద్యులు

విశాలాంధ్ర- పీలేరు : యస్ పి యస్ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి ప్రజల మన్ననలతో, ప్రజలకు సేవే మార్గంగా చికిత్సతో అనారోగ్యులను ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దుతున్నారు, టీ అంగడిల వద్ద హెూటల్స్ దగ్గర ఈ హాస్పిటల్ గురించి ప్రజలు చర్చించు కుంటూ ఉంటే రిపోర్టర్ దృష్టికి వచ్చింది. కలికిరిలో పీజీ సర్జన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకైక ఆసుపత్రి ఉండటంతో పాటి, ఎముకలకి సంబంధించి, చిన్న పిల్లలకి, గర్భిణీలకు, కళ్ళకు అన్ని వ్యాధులకు అతి తక్కువ ఖర్చుతో నయం అవుతుంది. బయట ప్రాంతాలకి వెళ్లకుండా కలికిరి చుట్టు పక్కల ప్రాంత ప్రజలు ఉపశమనం పొందుతున్నారు, ఆసుపత్రి ఛైర్మెన్ షైక్ అల్తాఫ్ ని పలుకరించగ తాము అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు వైద్య సేవలు అందిం చాలని 24 గంటలు ఆసుపత్రి అన్ని రకాల డాక్టర్స్ ని అందుబాటులో పెట్టామన్నారు, అదే కాకుండా కలికిరి లో ఏకైక సర్జరీ లకు సంబంధించి సర్జన్ డాక్టర్ మహమ్మద్ వసీం అందుబాటులో ఉండటం గతంలో అపోలో హాస్పిటల్స్ లాంటి పెద్ద ఆసుపత్రులలో పనిచేయడం ఎలాంటి వ్యాధి అయినా తన పరిధిలో సులువుగా మంచి సలహాలతో చికిత్స చేస్తున్నారు అని అన్నారు,

పంట నష్టంపై అంచనా వేయాలి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : వీరపునాయుని పల్లె మండల పరిధి లోని ఉరుటూరు గ్రామ పొలాల్లో ఎండుతున్న మినుము పంటను ఆదివారం ఏపీ రైతు సంఘం ప్రతి నిధులు పరిశీలించారు. నిట్టనిలువునా ఎండుతున్న పంటల ను చూసి నేతలు చలించిపోయారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూన్ మాసంలో కురిసిన వర్షాలకు మినుము పంట సాగైందని ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.15వేలు నుండి రూ.20వేల వరకు రైతులు ఖర్చు చేశారని గుర్తుచేశారు. ఇప్పటివరకు వర్షాలు కురవక పోవడంతో నిట్టనిలువునా ఎండుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరుటూరు గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ తాను సాగుచేసిన నాలుగు ఎకరాల మినుముపంటను తొల గించారని అలాగే ఇబ్రహీం మహ్మద్ కూడా ఎండుతున్న పంటను తొలగించేందుకు సిద్ధపడుతు న్నారని గుర్తుచేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడం ద్వారా ప్రభుత్వం ద్వారా రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శంకర్‌రెడ్డి, నారాయణ,నాగేంద్ర, షరీఫ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరించిన మంత్రి

విశాలాంధ్ర–రాయచోటి : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం గాలివీడు రింగు రోడ్డు మీదుగా వెళ్తున్న విషయం తెలుసు కొని ఇద్దరు మహిళలు అక్కడ వినతిపత్రాలు పట్టుకొని ఉండడాన్ని గమనించిన మంత్రి కాన్వాయి ఆపి వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వారి సమస్యలను వింటూ పదినిమిషాలు అక్కడే ఆగి వారిసమస్యలు పరిష్కరిస్తానని చెప్పడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్ బాల్ ఎంపికలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేట నందు ఆదివారం నాలుగవ తేదీన ఉమ్మడి కడప జిల్లా జూనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ ఎంపికలు నిర్వహించడం జరిగినది ఈ ఎంపికలకు పులివెందుల, జమ్మలమడుగు,వేముల కొత్తపల్లి, రైల్వే కోడూర్,పుల్లంపేట,రాయచోటి, సుండుపల్లి, మైదుకూరు, ఆగుడూరు, కోరకుంటపల్లి, ఉమ్మడి జిల్లాల నలుమూలల నుంచి సుమారు 170 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగినది ఈ ఎంపికలను కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ %%. జేసునాథరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, ఆర్గనైజర్ సెలెక్షన్ సెక్రెటరీ జగదీశ్వరయ్య,మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17 18 19 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారు ఎంపికలకు జిల్లా అసోసియేషన్ సభ్యులు గంగులయ్య, వివిధ పాఠశాల %ాణ, ౹ాజు%, లు అయినా ఆర్ రవీంద్ర రాజు, పి సుబ్రహ్మణ్యం,జి వెంకటరమణ, కె రవీంద్రనాథరాజు, సి అబ్దుల్ కరీం, గంగా శిరీష, చంద్రావతి నీలకంఠ సీనియర్ క్రీడాకారులు నాగార్జున, శ్రీను కార్తీకు, శివ పాల్గొన్నారు.

కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై దశలవారి పోరాటం

భూ కబ్జాలపై జిల్లావ్యాప్తంగా పరిశీలన సదస్సు ఆందోళన

తహసిల్దార్ల బదిలీల్లో భారీ అక్రమాలు : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై దశల వారి పోరాటాలకు సమయత్తం కావాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లా అపారమైన కొలజనిక్షేపాలు, విశాలమైన భూభాగం, సమృద్ధిగా మానవ వనరులు కలిగి ఉన్నప్పటికీ అవకాశవాద రాజకీయాలకు బలి అయ్యి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని జిల్లాలో చెప్పుకోదగ్గ భారీ పరిశ్రమ లేకపోవడం వల్ల నిరుద్యోగ యువత పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు, గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారని ఈ పరిస్థితుల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో జిల్లా స్వరూపం మారుతుందన్న ఆశలపై గత పాలక ప్రభుత్వాలు నీళ్లు చల్లుతూ వచ్చాయని వారు విమర్శించారు. ఒక్క పరిశ్రమ కోసం నాలుగు సార్లు శంకుస్థాపన చేయడం చరిత్రలో ఇదొక్కటే అన్నారు. వైయస్సార్ మరణానంతరం ఆగిపోయిన ఉక్కు పరిశ్రమ నిర్మాణం స్థానంలో ప్రభుత్వ రంగంలో పరిశ్రమ ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా జరిగిన దసల వారి పోరాటాలకు విభజన చట్టంలో పొందుపరిచినప్పటికీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన హామీలను పూర్తిగా పక్కకు నెట్టి రాష్ట్రానికి రాయలసీమకు వ్యతిరేక నిర్ణయాలు చేస్తూ వస్తుందన్నారు. ఐదు సంవత్సరాల జగన్ పాలనలో తన సొంత జిల్లా లో ఉక్కు పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేకపోయారన్నారు. ఏపీ హై గ్రేడ్ స్టీల్ పేరుతో ఒకసారి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాదయాత్ర దెబ్బకు మరోసారి జిందాల్ పరిశ్రమ కు శంకుస్థాపన చేసి ఆ ప్రజలను జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కేంద్రంలో టిడిపి ఆధారిత ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ రంగంలో పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేయాలని హక్కులు అవకాశాలు కోల్పోయిన కడప జిల్లా కు న్యాయం చేయాలని దసల వారి పోరాటం రాష్ట్ర జాతీయ నాయకులతో సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. దశాబ్దాల తరబడి ఇంటి స్థలం, సాగు భూమి కోసం విశ్రాంతంగా అధికారుల చుట్టూ తిరిగిన పంపిణీ చేయడానికి నిరాకరిస్తూ వచ్చిన పాలక ప్రభుత్వాలు గత వైఎస్ఆర్‌పి ప్రభుత్వంలో ఏకపక్ష అసైన్మెంట్ కమిటీ పేరుతో, రీ సర్వే, 22 ఏ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో విలువైన ప్రభుత్వ వంక వాగు చెరువు రస్త అసైన్డ్ దేవాదాయ ఈనామ్ వక్ఫ్ బోర్డు భూములనే కాకుండా ప్రైవేటు పట్టా భూములను కూడా కబ్జా చేశారన్నారు. జిల్లాలో ఇష్టారాజ్యంగా జరిగిన భూమాఫియా కబ్జాలపై సమగ్రమైన సమాచారంతో కబ్జాదారులను, సహకరించిన అధికారులను చర్యలు తీసుకోవాలని అందుకోసం భవిష్యత్తులో ఉద్యమం, ప్రత్యక్ష భూ పోరాటాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల ముందు బదిలీ అయిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసిల్దార్లను అదే రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోస్టింగులు ఇవ్వడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయి అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఎన్ వెంకట శివ, పి.చంద్రశేఖర్, ఎంవి సుబ్బారెడ్డి పి.సుబ్బరాయుడు, వీరశేఖర్, వేణుగోపాల్, కేసిబాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర -రాజంపేట: ఆశా కార్మికులకు కనీస వేతనం ఏర్పాటు చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు పి సుభాషిణి, ఏపీ ఆశ వర్కర్స్ యూని యన్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు రాజం పేట నియోజకవర్గాల ఆశా కార్యకర్తల సమావేశం రాజం పేట ఏఐటియుసి కార్యాలయం నందు రత్న అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న పి. సుభాషిణి, గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ ,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశా రు. జిల్లా వ్యాప్తంగా ఆశా,అంగన్వాడీ కార్యకర్తల పై జరుగు తున్న రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. 2024 ఫిబ్రవరి నెలలో గత ప్రభుత్వం యూనియన్ తో జరిపిన చర్చల్లో కుదుర్చుకున్న ఒప్పందం జీవోలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసి,టిబి, కరోనా అలవెన్సుల బకాయిలను తక్షణం చెల్లించాలని వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని క్యాజువల్ సెలవులు మెడికల్ సెలవులు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదని తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా యాప్ను తగ్గిస్తామని రికార్డులు ప్రభుత్వమే సరఫరా చేస్తామని మరణించిన ఆశా కార్యకర్తలకు మట్టి ఖర్చు కింద 20వేలు ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని తక్షణమే అని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వైఎస్ 60 నుండి 62 సంవత్సరాలకు పెంచుతూ జీవో జారీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు పెన్షన్ వేతనంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కోకన్వీనర్ సరోజ మాట్లాడుతూ స్కీం వర్కర్ల పై రాజకీయ వేధింపులు, ఇతర సమస్యల పైన ఉమ్మడి ఆందోళన కార్యక్రమం నిర్వ హిస్తామని తెలిపారు. సెప్టెం బర్ ఒకటి రెండు మూడు తేదీలలో విశాఖపట్నంలో జరుగు ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను ఏప్రదం చేయాలని మూడో తేదీ విశాఖ మహా నగరంలో జరుగు కార్మిక ప్రదర్శనలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సమా వేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం గంగాధర్ అన్నమయ్య జిల్లా యూనియన్ కార్యదర్శి రాజన్న భాగ్యమ్మ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ పాల్గొన్నారు.

దుష్టశిక్షణకే చౌడేశ్వరీ దేవత ఆవిర్భావం

విశాలాంధ్ర–గాలివీడు: కలియుగంలో దుష్టులను శిక్షించడానికి శ్రీ చౌడేశ్వరీ దేవత కర్నూలు జిల్లా నందవరంలో ఆషాడ మాష అమావాస్య రోజున ఆవిర్భవించిందని వేద పండితులు సుబ్రహ్మణ్యం శర్మ పేర్కొన్నారు. ఆదివారం ఆషాడ అమావాస్య శ్రీ అమ్మవారి జయంతి సందర్భంగా పులి కుంట గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవాయలంలోని అమ్మవారి మూలవిరాట్ మూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగాసుందరంగా అలంకరించి,భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర–రాయచోటి : ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఆగస్టు 5న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటీ, ఒంటిమిట్ట, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, సంబేపల్లి, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444